# 89వ పుష్పము

89. ఓం శ్రీ సాయి - అన్న వస్త్రదాయ నమః

1) నామ పారాయణ ప్రియుడు

"నా భక్తులకు అన్న వస్త్రములకు కొరత యుండ"దని స్వామి తన పూర్వ అవతారము షిర్డీ సాయిబాబా బోధించారు. స్వామి అన్న వస్త్ర దానము ఎప్పుడు చేయుచునే యుండును. స్వామి షష్టిపూర్తికి 8-10 లక్షల మందికి 8 రోజులు ఉచిత భోజనమనే ప్రసాదము ముప్పూటల పెట్టిరి. ఒకసారి డాక్టరు సొండుస్టీను స్వామి బీదలకు అన్నము వడ్డిస్తుండగా చూచి ఆనందాశ్రువులు రాల్చాడు. తల్లివలె భోజనము ఇస్తున్నారని అన్నాడు. తన ఆచరణ వలన స్వామి భక్తులకు బోధిస్తారు. బీదవారు ఆధ్యాత్మికంగా భాగ్యవంతులు. భాగ్యవంతులు ఆధ్యాత్మికంగా బీదవారు అని అన్నారు స్వామి. బీదవారు కారు, వారు మన సోదరులు అంటారు స్వామి. "స్వామి మాట సకల సౌభాగ్యముల మూట, స్వామి దృష్టి పారిజాత వృష్టి। స్వామి చేయి తల్లి ప్రేమలోని హాయి। సాయి కాదు ఒక తల్లి హాయి। వేయి తల్లుల ప్రేమలోని హాయి। అట్టి ప్రేమసాయి సత్యసాయి" అన్నారు స్వామి.

అన్నమన్నాద ఏవచ

అన్నాయ నమః = వి.స.నా. 983

"అద్యతేత్తి చ భూతానీతి అన్నమ్" = భూతములను తినువాడు

2) భూతములచే తినబడు అన్నమైనవాడు, అన్నము.

అన్నాదయః = వి.స.నా. 984

"అన్నమత్తీతి అన్నాదః సర్వం జగదన్నాది రూపేణ భోక్తృ భోగ్యాత్మక మేవేతి దర్శయితు మేవకారః చ శబ్దః సర్వ నామ్నా మేకస్మివ పరస్మివ పుంసి సముచిత్య వృత్తిం దర్శయితుమ్" = అన్నమును జీవరూపమున భక్షించువాడు అన్నాదుడు. (ఇందు ఏవకారము సర్వజగత్తును భోక్తృ భోగ్యముల రూపమైనదని తెలుపుటకును చ శబ్దము సర్వ నామములు, ముఖ్యుడైన పరమాత్మయందే యన్వయించుననుట తెలుపుచున్నది.

అట్టి ప్రేమసాయి అన్న వస్త్రదాయునకు నమస్కారము.

2) కవీశ్వరుడైన వాణీస్వరూపుడు - విద్యార్థి

ప॥ సద్గుణములు, సద్బుద్ధి, సత్యనిరతి
భక్తి క్రమశిక్షణ, కర్తవ్య పాలనములు
నేర్పునదె విద్య, నేర్పునదె గురువు
విద్యార్థి నేర్వవలయు
ఇంతకన్నను నేనేమి ఎరుకపరతు

సాధు సద్గుణ గణ్యతా। అధ్యాపకులారా॥

దివ్య అద్వైత దర్శన ప్రమాణములు (Cont.):

నను ప్రతీక దర్శన మిదం విష్ణు ప్రతిమాన్యా యేవ భవిష్యతి గౌణత్వ ప్రసంగాత్। వాక్య వైరూప్యాచ్ఛ వాక్యే వై రూప్యాచ్ఛ యత్రహి ప్రతీక దృష్టి రభిప్రేయతే సకృదేవా తత్ర వచనం భవతి యతా।

"మనో బ్రహ్మ"

"ఆదిత్యో బ్రహ్మ" యితి. ఇహ పునః

"త్వ హమహమస్మి అహంవై త్వమసి" ఇత్యాహహ ఆతః ప్రతీక శ్రుతి వైరూప్యాద భేద ప్రతిపత్తిః। భేద దృష్ట్యా పవాదాచ్ఛ॥ (ఇంకా వుంది)

3) సకలతత్త్వ బోధకుడు - ఆనందము - బ్రహ్మానందము

"ఆనందము 7 విధములు. 1) లౌకికమైన భోగ భాగ్యములతో తులతూగుతూ, ఆరోగ్యమైన దేహము కలిగి అన్నివిధములైన అనుకూలములు కలిగియున్న ఆనందం మనుష్యానందము, 2) దానికంటె నూరురెట్లు అధికమైన ఆనందము పితృ దేవతానందము, 3) దానికంటె నూరురెట్లు ఆనందము గంధర్వానందము, 4) దానికంటె నూరురెట్లు అధికమైన ఆనందము దేవానందము, 5) దానికంటె నూరురెట్లు అధిక ఆనందము విరాట్ పురుష ఆనందము, 6) దానికంటె నూరురెట్లు ఆనందము ప్రజాపతి ఆనందము, 7) దానికంటె నూరురెట్లు అధిక ఆనందము హిరణ్యగర్భానందము. దానికంటె నూరురెట్లు ఆనందము బ్రహ్మానందము. బ్రహ్మానందము ఎంతటితో కూడినదో మీరూహించుకొనవచ్చును. ఈనాడు కొడుకు పుట్టినా బ్రహ్మానందంగా వుందంటారు. క్లాసులో ఫస్టుక్లాసు మార్కులు వచ్చినా బ్రహ్మానందంగా వున్నదంటారు. ఈ ఆనందముకున్నూ బ్రహ్మానందముకున్ను ఎన్నికోట్ల మైళ్ల దూరము. బ్రహ్మ భావముతో ఆనందించడమే బ్రహ్మానందం. ఆ బ్రహ్మానంద తత్త్వమే మోక్ష ప్రాప్తి" స్వామి.

4) సర్వజ్ఞుడు - తైత్తిరీయోపనిషత్తు (2 ఆనందవల్లి - 8వ అనువాకం)

ఉ॥ సైషానందస్య మీమాగ్ సా భవతి ॥

యువాస్యాత్సాధు యువాధ్యాయకః । ఆశిష్ఠో, దృఢిష్ఠో బలిష్ఠః తస్యేయం పృథివి । సర్వాలిత్త్య పూర్ణస్యాత్ స యోకో మానుష ఆనందః ॥ శ్రోత్రియస్య చ అకామాహతస్య । తే ఏశతం మానుషా ఆనందాః । స ఏకో మనుష్య గంధర్వాణమా ఆనందః । శ్రోత్రియస్య చ అకామాహతస్య (3) తేయేశతం । మనుష్య గంధర్వాణా మానందాః స ఏకో దేవ గంధర్వాణా మానందః । శ్రోత్రియస్య చ అకామహతస్య ॥ (4) తేయే శతం దేవ గంధర్వాణా మానందః । శ్రోత్రియస్య చ అకామాహతస్య (5) తేయే శతం పిత్యాణాం చిరలోక లోకానా మానందః । స ఏక అజాన జానం దేవానా మానందః ॥ శ్రోత్రియస్య చ అకామహతస్య (6) తేయే శత మజాన జానాం దేవనా మానందః । స ఏక కర్మ దేవానాం ఆనందః ॥ ఏ కర్మణా దేవనసియంతి శ్రోత్రియస్య చ అకామహతస్య ॥ (7) తేయే శతం కర్మ దేవానాం దేవానా మానందాః । న ఏకో దేవానా మానందః । శ్రోత్రియస్య చ అకామహతస్య (8) తేయే శతం దేవానా మానందః । న ఏక ఇంద్రస్యానందః । శ్రోత్రియస్య చా కామాహతస్య ॥ (9) తేయే శత మిన్ద్రస్యానందః । స ఏకో బృహస్పతే రానన్దః । శ్రోత్రియస్యచ అకామహతస్య ॥ (10) తేయే శతం బృహస్పతే రానన్దాః । స ఏకో ప్రజాపతే అనన్దః శ్రోత్రియస్య చ అకామహతస్య॥ (11) తేయే శతం ప్రజావతే రావన్దః । ఏకో బ్రహ్మణ అనన్దః శ్రోత్రియస్య చ అకామహతస్య॥

సా యచ్చాయం పురుషే । యశ్చా సా వాదిత్యే స ఏకః ॥

చ । అకామహతస్య = కామముచేత హతుడు కానివాడు, కోరికలు పూర్తిగా లేనివాడు. శ్రోత్రియమునకునూ అట్టి ఆనందమే యుంటుంది. ఆనందము రెండు విధములు. లౌకికానందము, బ్రహ్మానందము. ఆనందమనగా బ్రహ్మానందమే. దీనియొక్క అంశముచేత లేశముచేత జగతుత జీవించుచున్నది. ఇది స్వాభావికము: పరిపూర్ణము, ఏకము, అద్వైతము పరబ్రహ్మము ఆనంద స్వరూపుడు. అది అవాఙ్మానస గోచరము. ఆనందమునకు ఆనందికి అభేదమే, సముద్రమునకు సముద్ర బిందువునకు అభేదమే కదా. అట్లే ఆనందమునకు ఆనందికిని. ఆనందము సంభవించుటకు సాధనములు సదాచారము, అకామహతత్వము, శ్రోత్రియత్వము.

5) ప్రేమస్వరూపుడు - దివ్యాత్మ స్వరూపులు

"మీరంతా దివ్యాత్మ స్వరూపులు. ప్రేమాత్మ స్వరూపులు. స్వచ్ఛమైన ప్రేమ మూర్తులు, దివ్య ఆత్మ అవతారమూర్తులు" (స్వామి).

దివ్యలీల : ఒకసారి చాలామంది భక్తులు దూర దేశములనుండి పుట్టపర్తికి వచ్చారు. అప్పడు స్వామి పుట్టపర్తిలో లేరు. వచ్చినవారు చాలా విచారించారు. వెంటనే స్వామి ప్రత్యక్షమై వారందరకు దర్శనమిచ్చి, మందిరంలోనికి వెళ్లి

నారు. భక్తులు సంతోషాతిశయము చేత బిగ్గరగా అరిచారు. నిలయములో వున్న భక్తులంతా పరుగెత్తుకుని వచ్చారు. కాని స్వామి మందిరంలో వుంటేగా. దూరమునుండి వచ్చిన భక్తుల ఆర్తనాదము విని స్వామి దర్శనమిచ్చారు. వారంతా "దేవుడు దయామయుడు దూరదేశం నుంచి వచ్చామని మనకు దర్శనమిచ్చారు. స్వామి దేవుడే! ఇందు సంశయమేమియు లేదు" అని అనుకున్నారు.

దివ్య చికిత్స : ఒకసారి స్వామి భక్తులతో భోజనం చేశారు. వారిలో నాగమణి యున్నది. స్వామిని విశ్రాంతి తీసుకోమన్నారు. స్వామి తన గదికి వెళ్ళారు. నాగమణి భజనలు వ్రాసుకుంటోంది. ఇంతలో ఒక ముసలివాడు తేలుకుట్టితే బాధతో వచ్చాడు. నాగమణి విభూతి రుద్దింది, నొప్పి తగ్గింది. వాడు వెళ్ళిపోయాడు.

6) సర్వజన ప్రియుడు - బాబా గొప్పతనము (పండిత రవిశంకర్)

భగవాను శ్రీ సత్యసాయిబాబా సముఖంలో కొన్ని సితారు ప్రదర్శనలు ఇవ్వటం నా అదృష్టంగా భావిస్తున్నాను. బాబా నన్ను ఆశీర్వదించారు. నేను ఒక ప్రదర్శనం బృందావనం, బెంగుళూరులో ఇచ్చారు. అది కాలేజీ హాస్టలు. 1980 ఫిబ్రవరి నెల. కాలేజీ విద్యార్థులు, అధ్యాపకులు, భక్తులు యున్నారు. స్వామి సింహాసనము మీద సామ్రాట్టువలె కూర్చున్నారు. నేను స్వామి కుడివైపున వున్నాను. నేను ఇదివరకు రెండు ప్రదర్శనలు ఇచ్చాను. అవి పుట్టపర్తిలో జరిగాయి. ఇప్పుడు ప్రతివారి దృష్టి స్వామి మీదనే యున్నది. నా వంక ఎవ్వరు చూడటం లేదు. ప్రేక్షకుల దృష్టి ఆర్టిస్టు మీద ఉండకపోతే నిరుత్సాహంగా యుంటుంది. ఇప్పుడు మైకు మొదలగునవి బాగానే యున్నాయి. అంతా నిశ్శబ్దం. ఉత్సాహమైన ప్రదర్శన ఇచ్చాను. పూర్తి అయింది. ప్రేక్షకుల వద్ద నుండి వచ్చిన చప్పట్ల శబ్దం నేను ఇదివరకు ఎక్కడ విని యుండలేదు. అంతా సంతోషించారు. స్వామి ఒక నవరత్న మాలను సృష్టించి స్వయంగా నా మెడలో వేశారు. స్వామి అన్నారు, "నేను ఇదివరకు ఇచ్చిన నవరత్న హారాన్ని రవిశంకరు పోగొట్టుకున్నాడు.అందుచేత ఇప్పుడు మరొకటి ఇస్తున్నాను". స్వామికి నేను కృతజ్ఞుడను. నా ఆశ్చర్యమేమిటి అంటే. స్వామి ఇటువంటి నవరత్నమాలయే తమ 50వ జన్మదినోత్సవమునాడు ఇచ్చారు. అది న్యూయార్కులో పోయింది. అదే మరల సృష్టించి ఇవ్వడం నా అదృష్టం. స్వామి అనుగ్రహించారు. నన్ను ఆకర్షించింది, వారి అనంతమైన దివ్యశక్తి. ప్రతివారికి అపారమైన వారి ప్రేమను అందివ్వడం."

7) స్తుతి ప్రియుడు - దివ్యభజన

సీతా వల్లభ । సుందర రామ ।
శ్రీరామ జయరామ సత్యసాయి రామ ।
దాశరథే రామ । జయ జయ రామ ॥సీ॥
రఘుకుల భూషణ । రాజారామ ।
దాశరథే రామ । జయ జయ రామ ॥సీ॥

దివ్య ఈశ్వరతత్త్వము (Cont) : ఇంక ఈశ్వరునికి ప్రకృతితో (మాయతో) గల సంబంధము విచారించాలి. భూమి, జలము, అగ్ని, వాయువు, ఆకాశము, మనస్సు, బుద్ధి, అహంకారము అని ఎనిమిది విధములుగా పరమేశ్వరుని మాయాశక్తి విభజింపబడినది. ఈ జగత్తు భూతపంచకము యొక్క సమిష్టి, పంచభూతముల, సూక్ష్మములును, అపంచీకృతములును నగు పంచతన్మాత్రలను సూచించుచున్నవి. మనస్సుకు కారణమగు అహంకారము; బుద్ధి, అహంకారమునకు కారణమగు మహతత్త్వము; అహంకారమంటే అవిద్యా సంయుక్తమగు అవ్యక్తము. చతుర్వింశతి, భేద భిన్నమగు ఈ ప్రకృతి, అష్టా విధ భేదాంతర్గత మొనర్చబడి ఇట్లు చెప్పబడినది. ఈ ప్రకృతి అపరము అనగా నికృష్టము. ఇది జడము, పరార్థమునునై యున్నది. జీవులందు సాత్విక, రాజసిక, తామసికములగు శమ, దమాదులును, హర్షదర్పములును, శోక మోహములును నగు ఏ ఏ భావములు, వారి వారి కర్మముల వలన గలుగు

చున్నవో, వానిని భగవంతుని నుండియే కలిగెను. అవి భగవంతుని నుండి కలిగినను, భగవంతుడు వాని కధీనుడు కాడు. అవియే భగవంతుని యధీనములో నున్నవి. భగవంతుడే పరమార్ధ సత్యము. అవి భగవంతునియందు కల్పిత ములు. కల్పిత వస్తువు సత్తా అధిష్ఠానము యొక్క సత్తనే ఆశ్రయించుకొని యుండును. స్థాణువున పురుష భ్రమ కలు గుట వల్ల స్థాణువున పురుషుడు కల్పింపబడుచున్నాడు. కాని పురుషుని యందు స్థాణువు కల్పింపబడుట లేదు.

8) వేదాంతవేద్యుడు - గణపత్యుపనిషత్తు

ఉ॥ సర్వం జగదిదం తత్వస్థిష్టతి ।
సర్వం జగదిదం త్వయి లయమేష్యతి ।
సర్వం జగదిదం త్వయి ప్రత్యేతి ।
త్వం భూమి రాపోనలోనిలో నభః ।
త్వం చత్వారి వాక్పరిమితా పదాని ।
త్వం గుణత్రయాతీతః । త్వం దేహత్రయాతీతః ।
త్వం కాలత్రయాతీతః । త్వం మూలాధారే స్థితోసి ।
నిత్యం । త్వం శక్తి త్రయాత్మకః ।
త్వం యోగినో ధ్యాయంతి నిత్యమ్ ॥

త్వం బ్రహ్మా । త్వం విష్ణు । త్వం రుద్రః త్వం ఇంద్ర । త్వం అగ్ని । త్వం వాయు । త్వం సూర్య । త్వం చంద్రమా । త్వం బ్రహ్మ భూర్భు వస్సువరోమ్ ॥

## ఓం తత్సత్